జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం | 09 | జూలై | 2025 | పేజీలు: 10

## నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమానికి మరింత ప్రాధాన్యత

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

గ్రామాల్లో రూ. 1.89 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

2





## పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం

నిరుపేదలకు సన్న బియ్యం వరం

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

సన్న బియ్యంతో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే



**చేవెళ్ల జూలై 08(ప్రజా జ్యోతి):** పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని నిరుపేదలకు సన్న బియ్యం ఒక వరం లాంటిదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు.మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామంలోని జీవ్వనోల్ల కృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి ..మిగతా 2లో

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

5వ డివిజన్ సాయిరాం నగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన

15 డివిజన్ రఘురాం నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పనులను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర





**రాజేంద్రనగర్, జులై 08 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ..మిగతా 2లో



## రాజేంద్రనగర్‌లో హైడ్రా అధికారుల కొరడా

నలంద నగర్ కాలనీలో పార్కు స్థలం కబ్జాపై ఇటీవల కాలనీవాసులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు

కూల్చివేతల అడ్డుకున్న నిర్మాణదారులు

అధికారులతో వాగ్వివాదం ఉద్రిక్తత

భారీ పోలీసు బందోబస్తు మధ్య పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలకు హైడ్రా కూల్చివేతలు



**రాజేంద్రనగర్, జూలై 08 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ నలంద నగర్ లో హైడ్రా అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు దీంతో అక్కడ కాసేపు ఉద్యత పరిస్థితులు నెలకొన్నాయి. నలంద నగర్ లోని సర్వేనెంబర్ 5లో హెచ్ఎండిఏ అప్రూవల్ వెంచర్ లో 1034 గజాల విస్తీర్ణంలో పార్కు స్థలం ఉంది. అది కొందరు వ్యక్తులు కబ్జా చేశారని ఇటీవల హైడ్రా అధికారులకు నలందనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఫిర్యాదు చేశారు. అయితే గతంలో కబ్జా చేసిన పార్కు స్థలంలో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి హైడ్రా అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. అయినా ఆక్రమణ దారులు రాత్రుల సమయంలో బోర్డును తొలగించారని మరోసారి నలంద నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హైడ్రా అధికారులకు మరోసారి ఫిర్యాదు చేయడంతో మంగళవారం భారీ పోలీసు బందోబస్తు ..మిగతా 2లో

## కల్తీకల్లు తాగి 12 మంది అస్వస్థతకు గురి..

### రాందేవ్ రావ్ ఆసుపత్రిలో చికిత్స

### పరామర్శించిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, జులై 08 (ప్రజా జ్యోతి):** శేర్లింగంపల్లి కి చెందిన 12 మంది నిరుపేదలు కల్తీకల్లు తాగి తీవ్ర అస్వస్థతకు గురై రాందేవ్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసుకున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వెంటనే రాందేవ్ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి తక్షణ వైద్య సహాయం అందించా ల్సిందిగా వైద్యులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ లీడర్ ఈ కల్లు దుకాణం నడుపుతున్నారని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని ఎట్టి పరిస్థితుల్లో ఈ విషయాన్ని ఇక్కడితో వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

## జిల్లా సమైక్య అధ్యక్షురాలకు ఘనంగా సన్మానం




బషీరాబాద్ జూలై 8 ప్రజా జ్యోతి : బషీరాబాద్ మండల కేంద్రంలో సమైక్య భవనంలో మంగళవారం రోజు ఏపిఎం పద్మారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి సమావేశానికి అడిషనల్ డిఆర్డిఓ నరసింహులు, ప్రాజెక్టు మేనేజర్ భీమయ్య, శ్రీనిధి మేనేజర్ లక్ష్మయ్య పాల్గొనడం జరిగింది ఈ సందర్భంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకిని ఘనంగా సాల్వ పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీసీలు సేవ్య నాయక్, రాములు, అంపయ్య, భీమ్లా నాయక్, కవిత, నర్సమ్మ, వివిధ గ్రామ సంఘం అధ్యక్షురాలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మొదటి పేజీ తరువాయి...

100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 5వ డివిజన్ సాయిరాం నగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన కల్పించి నీటి గుంటలలో దోమల నివారణ కొరకు ఆయిల్ బాల్స్ ను వెదజల్లారు .15 డివిజన్ రఘురాం నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు.

ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.

ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ స్వాతి, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్‌లో హైడ్రా అధికారుల కొరడా

మొదటి పేజీ తరువాయి...

మధ్య హైడ్రా కూల్చివేతలు ప్రారంభించారు. దీంతో ఆక్రమణదారులు ఈ స్థలం మాదే అంటూ మహిళలు మరికొందరు చేరుకొని హైడ్రా కూల్చి వేస్తున్న జెసిబిలను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో పోలీసులు ఆందోళనకారులను





అదుపులోకి తీసుకొని, కూల్చివేతలను అడ్డుకుంటే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. పార్కు స్థలంలో నిర్మించిన షెడ్డును ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు పూర్తిగా నేలమట్టం చేశారు. అనంతరం పార్కు స్థలాన్ని సర్వే చేసుకుని నలంద నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఖడీలు ఏర్పాటు చేసుకొని స్వాధీనం చేసుకున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమానికి మరింత ప్రాధాన్యత

**ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**

**గ్రామాల్లో రూ. 1.89 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం**

**అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు**



యాచారం, జులై 08 (ప్రజాజ్యోతి): అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందేలా నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం కొత్తపల్లి, తక్కళ్లపల్లి, నందివనపర్తి, సింగారం, అయ్యవారిగూడెం, యాచారంలో రూ. 1.89 కోట్లతో యుజిడి, సిసి సీసీ రోడ్లు ఇతర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధికి సంక్షేమానికి మరింత పెద్దపీట వేస్తూ పేద ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి పనుల్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తుందన్నారు. ఆయా గ్రామాల్లో తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవ్వలేదని పలువురు తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ప్రభుత్వం నిబంధనలు అనుసరించి ప్రాధాన్యత క్రమంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. సంక్షేమ పథకాల లబ్ధి పొందడంలో ఏ ఒక్కరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతుందని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో గ్రామాలు స్వయం సమృద్ధిని సాధించేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి , మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు అమృత సాగర్, ఉప్పల భాస్కర్, షోయబ్, పరికుప్పల సుధాకర్, గడల మల్లేష్, పలువురు అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

భోజనంలో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా ఒక్కరికీ కూడా కొత్తగా రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఇచ్చిన హామీ మేరకు అర్హులుగా ఉన్న ప్రతీ ఒక్కరికి రేషన్కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నాణ్యతగా ఉన్న సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలు మూడు పూటల తృప్తిగా భోజనం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర



పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, కాంగ్రెస్ సీనియర్ నేత బల్వంత్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పైళ్ల మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, ధవల్గారి గోపాల్ రెడ్డి, శంకర్, కేసారం రమేష్, జంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, ముడిమ్యాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, జగన్ గౌడ్, మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొజ్జంకి సత్యనారాయణ, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మైనార్టీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాన్ పాషా,బషీర్ లియాకత్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, రవీందర్, జీవనల్ల కృష్ణ కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ యూనిఫాం కాంటాక్ట్ ఇతర ప్రాంతాల వారికి ఇస్తున్న పివోలు

**ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్న శేరిలింగంపల్లి స్థానిక మహిళలు..**

**శేరిలింగంపల్లి,జూలై 08 (ప్రజాజ్యోతి):** స్కూల్ యూనిఫాం ను పొదుపు సంఘాల ద్వారా కుట్టడం వలన వారి ఉపాధికి భరోసా ముఖ్య ఉద్దేశ్యమును ఇతర ప్రాంతా ల వారికి కాంటాక్ట్ ఇచ్చి జి హెచ్ ఎం సి ప్రాజెక్టు అధికారిని లు తప్పు దోవ పట్టించుచున్నారు అని శేరిలింగంప ల్లి లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశా లలో విద్యార్థులకు స్కూల్ యూని ఫాంలు కుట్టి ఉపాధి పొందుతున్న స్థానిక మహిళలు ప్రెస్ మీట్ పెట్టి మరి వారి సమస్యలను ఏకరువు పెట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మహిళా దినోత్సవ దినం సందర్భంగా.. మహాలక్ష్మి మహిళా శక్తి అనే కార్యక్రమ నిర్వహణ సభలో కోటి మంది మహిళలు



కోటీశ్వరులు కావాలనే సంకల్పంతో ఉంటే అధికారుల నిర్వాకం వల్ల స్థానికంగా ఉన్నా పేద మహిళల ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడి ఎదని మహిళలు వాపో యారు.. స్థానిక మహిళలలకి ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఇతర ప్రాంతాల వారికి ఇవ్వడంపై స్థానిక కార్పొరేటర్ లు ఎమ్మెల్యే అరికే పూడి గాంధీ దృష్టి కి తీసుకువచ్చిన వారి మాట లను సైతం లెక్క చేయడం లేదని వారు అన్నారు. ఉపాధిలేని మహిలల కు గవర్నమెంటు యూని ఫాం కట్టుటను మహిళా పొదుపు సంఘాలకు జి హెచ్ ఎం సి ప్రాజెక్టు అధికారిని ద్వారా కుట్టుట కు అనుమతి ఇవ్వవలసినది ఆ దేశాలు జారి చేసే చందానగర్ సర్కిల్ -21 ప్రాజెక్టు అధికారిని విజయలక్ష్మి ,శేరిలింగంపల్లి సర్కిల్-20 ప్రాజెక్టు అధికారిని నాగమ ల్లీశ్వరిలు మహళ పొదుపు సంఘాల (స్త్రీ శక్తి పొదుపు సంమూలు) సంభందించిన యుసిడి ద్వారా ఈ స్కూల్ యూనిఫాం కెటా యించేది ఉండగా అనేక సంవత్సరా లుగా ఉన్న స్థానిక మహిళలకు ఇవ్వకుం డా వేరె మండలములకు ఇస్తున్నారు. అని తెలిపారు.పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధ్యక్షురాలు ఎం. వీణా కుమ్మక్కు అయ్యి స్థానిక మహిళలలకి అన్యాయం చేస్తున్న విషయము స్థానిక ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ల మాటను సైతం లెక్క చేయడం లేదని, స్థానిక పేద మహిళలకి ఉపాధి హామీ కలిగేలా చర్యలు తీసు కోవాలని ఆశా స్వశక్తి పొదుపు సంఘం అధ్యక్షురాలు తెలిపారు.

## నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం,



**ధారూర్ జులై 08(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలోప్రధానోపాధ్యాయులు మొరంగపల్లి అశోక్ నేతృత్వంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువ మొత్తంలో హాజరైనారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ మాట్లాడుతూ......ఈ సంవత్సరం గతేడాది కంటే ప్రైవేటు పాఠశాలల నుంచి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో అడ్మిషన్ అయ్యారు.ప్రస్తుతం 184 మంది విద్యార్థులు ఉండగా ప్రైవేటు నుండి 26 మంది విద్యార్థులు వచ్చారని తెలిపారు.విద్యార్థులను క్రమం తప్పకు ండా ప్రతి రోజు ప్రార్థన సమయానికి తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపెవిధంగా కృషిచేయాలని, పరిశుభ్రంగా ఉండ లా చూడాలని,వర్షాకాలం కాబట్టి మన పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, రోగాల బారిన పడకుండా ఉండేం దుకు అటు తల్లిదండ్రులు,ఇటు విద్యార్థులు ఆరోగ్య నియమాలు పాటించాలి సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు యాదమ్మ, అరుణ,శాంతమ్మ,సరిత, అరుణ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలీస్ అకాడమీ మన్నెగూడ జాతీయ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలి

**వికారాబాద్ డిస్టిక్ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్**

**వికారాబాద్ ప్రతినిధి, జూలై8(ప్రజా జ్యోతి):** పోలీస్ అకాడమీ-మన్నెగూడ జాతీయ రహదారి ( ఎన్ హెచ్- 163)పనులను వెంటనే ప్రారంభించి, వేగవంతంగా పూర్తి చేయాలని లేనిచో కార్యాచరణను తీసుకొని ఉద్యమం తీవ్రతరం చేయాల్సి వస్తుందని వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం ( వి ఢి. ఢి. ఫోరం) అధ్యక్షులు కే.శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో ఎన్ హెచ్ 163 మార్గంలో ప్రతి రోజు ఏదో ఒక చోట ప్రమాదం జరుగుతూ ఉందని, మృత్యువా త పడుతున్నారని, క్షతగాత్రులు అవుతున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు. గత నాల్గు సంవత్సరాలుగా పోలీస్ అకాడమీ- మన్నెగూడ మార్గం లో దాదాపు 750 ప్రమాదాలు జరిగాయని, 200 మంది వరకు మరణాలు సంభవించాయని, 800 మంది వరకు క్షత గాత్రులు అయ్యారని ఆయన తెలిపారు. జిల్లా ప్రజాప్రతినిధులు ఈ విషయంలో చొరవ చూపాలని, మనుషుల ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదని అన్నారు. ఈ రోడ్డు విషయ మై తమ ఫోరం అధ్వర్యం లో జరిగిన సమావేశం లో వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు కూలంకషంగా చర్చించడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో తమ కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన హెచ్చరించారు

## మరొక ఆధార్ సెంటర్ ను నెలకొల్పాలని అఖిలపక్ష నాయకుల వినతి




**కొడంగల్ జులై 8 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఒకే ఆధార్ సెంటర్ ఉండడంతో ప్రజలకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆధార్ కార్డు లో ఏ చిన్న తప్పు జరిగినా సరి చేసుకోవడానికి మళ్లీ మళ్లీ ఆధార్ సెంటర్ లకు పోవాల్సి వస్తుందని ఒకే ఆధార్ సెంటర్ ఉండడంతో గంటల తరబడి నిల్చో వలసి వస్తుందని ఒక్కోసారి రెండు, మూడు రోజులు టైం పడుతోందని ఆధార్ కార్డులో పేరు అడ్రస్ ఫోన్ నెంబర్, పిన్కోడ్ నెంబర్ మొబైల్ నెంబర్ ఇవన్నీ కరెక్ట్ గా ఉంటేనే ఆధార్ కార్డు చెల్లుబాటు అవుతోందని ఏ చిన్న తప్పు ఉన్న ఆధార్ కార్డు సరిచేసుకొని రావాలని సూచిస్తున్నారని బాధితులు రాపోతుండడంతో అఖిలపక్ష నాయకులు కోడంగల్ మున్సిపల్ కేంద్రంలో మరొక ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని తాసిల్దార్ బి విజయకుమార్ కు అఖిలపక్షం నాయకులు వినతి పత్రం సమర్పించారు. అనంతరం తాసిల్దార్ బి విజయ్ కుమార్ మాట్లాడుతూ కోడంగల్ మండల కేంద్రంలో మరొక ఆధార్ సెంటర్ నెలకొల్పడానికి పై అధికారులతో మాట్లాడతానని మరొక ఆధార్ సెంటర్ నెలకొల్పడానికి చర్యలు చేపడతామని తెలిపారు . కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు , శంకర్ నాయక్, కృష్ణ యాదవ్, ఎస్బి గుల్షన్ , రమేష్ బాబు, బషీర్, డాక్టర్ నవాజ్ , తలారి శేఖర్, ఆసిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ ఏజెంట్ల ను నియమించుకోవాలి

**సబ్ కలెక్టర్, నియోజకవర్గ ఎలక్షన్ ఆఫీసర్ లింగ్య నాయక్**

**కొడంగల్ జులై 8 ప్రజా జ్యోతి న్యూస్ :** మంగళవారం కోడంగల్ లోని మండల తహసిల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్, నియోజ కవర్గ ఎలక్షన్ ఆఫీసర్ లింగ్య నాయక్ మండల తహసిల్దార్ విజయ్ కుమార్ తో కలిసి ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ద్వారా పారదర్శక ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ స్థాయిలో ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు, ప్రతి పోలింగ్ కేంద్రంలో బిఎల్ఓ తో కలిసి పారదర్శకంగా



ఓటర్ల జాబిత నమోదుకు కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయ క్. బిఆర్ఎస్ నాయకులు రమేష్ బాబు . డాక్టర్ నవాజ్ , కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్. ఆసిఫ్ ఖాన్.ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్బి .గుల్షన్, బిజెపి నాయకుడు కృష్ణ యాదవ్ , సిపిఐ నాయకులు ఇంధనూర్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ఆరు సంవత్సరాల బాలిక కిడ్నాప్ కలకలం

**కల్లు కాంపౌండ్లు కల్లు తాగించి అపహరించిన గుర్తు తెలియని మహిళ**

**పోలీస్ స్టేషన్లో తల్లి ఫిర్యాదు కేసు నమోదు**

**బాలిక కోసం 3 స్పెషల్ టీంలు ఏర్పాటు చేసిన పోలీసులు**





**రాజేంద్రనగర్, జూలై 08 (ప్రజా జ్యోతి)** కల్లు కాంపౌండ్ నుండి ఆరేళ్ల బాలిక ను గుర్తి తెలియని మహిళ అపహరించిన ఘటన శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ సిఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్నగర్ జిల్లా మిడ్జిల్ మండలం కంచన్పల్లి గ్రామానికి చెందిన యాతముని లక్ష్మమ్మ, భర్త రమేష్ లేబర్ పని చేసుకుంటూ గ్రామంలో ఉంటారన్నారు. వీళ్లు బిక్షాటన కొరకు హైదరాబాద్ నిత్యం వస్తూ ఉంటారని, ఈనెల 1వ తేదీన ఖ్యాత మౌని లక్ష్మమ్మ ఆమె పెద్ద కూతురు కీర్తన (6) చిన్న కూతురు అర్చన (3) తో పాటు వాళ్ళ మామతో కలిసి శంషాబాద్లో రైలు దిగి పక్కనే ఉన్న కల్లు కాంపౌండ్ లో కళ్ళు తాగుతున్న క్రమంలో మరో గుర్తుతెలియని మహిళ వచ్చి వీళ్ళ ముందు వరుసలో కూర్చొని కళ్ళు సేవిస్తుంది, వీరి



ఆరు సంవత్సరాల కూతురు కీర్తన ఆ మహిళ పక్కన కూర్చోగా ఆ బాలికకు గుర్తు తెలియని మహిళ కల్లు తాగించి, నీకు కిరాణా షాపులో చాక్లెట్లు కొనిస్తానని బయటికి తీసుకెళ్తుండగా తల్లి చూసి మళ్ళీ వస్తది అనుకొని ఊరుకోవడంతో అరగంటసేపటి వరకు బాలిక తిరిగి రాకపోవడంతో తల్లి లక్ష్మమ్మ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికిన కనిపించకపోవడంతో లక్ష్మమ్మ వారి గ్రామానికి వెళ్లడంతో లక్ష్మమ్మ అన్న సత్యనారాయణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇయ్యాలని చెప్పడంతో మంగళవారం ఫిర్యాదు చేయడంతో వెంబడె కిడ్నాప్ కేసు నమోదు చేసి, సీసీ కెమెరాలను పరిశీలించగా పాపను గుర్తు తెలియని మహిళ తీసుకెళ్తున్నట్లు సీసీ కెమెరాలలో దృశ్యాలు రికార్డ్ అన్నారు. పాపను తీసుకెళ్లిన మహిళలను పట్టుకునేందుకు మూడు ప్రత్యేక పోలీస్ టీంలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. తొందర్లోనే కిడ్నాప్ కేసును చేదిస్తామన్నారు.

## ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న హోర్డింగ్స్ మరియు ఫ్లెక్సీలు






**కొడంగల్ జూలై 8 ప్రజా జ్యోతి న్యూస్ :** ఈ మధ్యకాలంలో కోడంగల్ మున్సిపాలిటీ పరిధిలో అడ్వర్టైజ్మెంట్ చేసుకోవడానికి హాస్పిటల్స్ , విద్యాసంస్థలు , మరియు ప్రైవేటు కంపెనీలు, తదితరులు హో ర్డింగ్ , ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇదే విషయమై ప్రజా జ్యోతి విలేకరి మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ ను సంప్రదించగా మున్సిపల్ పర్మిషన్ లేకుండా హోడింగ్స్ ఏర్పాటు చేయరాదని ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చట్టారీత్యా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ప్రైవేటు సంస్థలైన హాస్పిటల్స్ అయినా విద్యాసంస్థలైన ఎవరైనా సరే హోల్డింగ్స్ గఏర్పాటు చేసే ముందు మున్సిపల్ అధికారులకు తెలపాలని మున్సిపల్ నియమ ని బంధనాల ప్రకారం మాత్రమే ఏర్పాటు చేయాలని లేనిచో మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు .

## సమాచార హక్కు చట్టం వికారాబాద్ జిల్లా సెక్రటరీగా గుజ్జరి మహేందర్ ఏకగ్రీవ ఎన్నిక



**మోమిన్ పేట్ జూలై 8 (ప్రజా జ్యోతి )** సమాచార హక్కు చట్టం వికారాబాద్ జిల్లా సెక్రటరీగా గుజ్జరి మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక ఆర్.టి.ఐ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ అవినీతి జరిగిన బయటకు తీసి ప్రజలకు మేలు జరిగే విధంగా పనిచేస్తానని ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రంలో చాలా అవినీతి జరుగుతుందని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి అంతం నా పంతం అనే విధంగా పనిచేస్తానని మహేందర్ తెలిపారు అలాగే ఎక్కడ అవినీతి జరిగిన తమకు సమాచారం ఇస్తే వెంటనే దానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మరియు స్రవంతి వెంకటేశం షేక్ గౌస్ మరియు తెలంగాణ రాష్ట్ర ఆర్.టి.ఐ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**కేశంపేట జూలై 8 ( ప్రజా జ్యోతి)** కేశంపేట మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఇందిర మహిళ సమైక్య సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కిష్టయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో మహిళ సంఘాలు ఎంతో ప్రగతిని సాధించాయి మహిళలకు మహిళా సమాఖ్య ద్వారా మహిళలకు ఎంతో సహాయాన్ని పొందారని అని అన్నారు అదేవిధంగా స్కూల్ యూనిఫామ్ కుట్టు మిషన్ కేంద్రాలు అమ్మ ఆదర్శ పాఠశాలలకు చైర్మన్గా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు పౌల్ట్రీ డైరీ పాడి పరిశ్రమ ఎంటర్ప్రైజెస్ సోలార్ యూనిట్లు ఆర్టిసి బస్సులు గోదాములు పెట్రోల్ బంకులు మొదలైన స్కీములను ఏర్పాటు చేసి కోటి మహిళాలను కోటేశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి కార్యదర్శి సుగుణమ్మ కోశాధికారి గీత మండల ఎంపీఎం భగవంతు సీసీలు రామచంద్రయ్య మల్లేష్ యాదయ్య నరసింహ సమాఖ్య అకౌంటెంట్ కవిత వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు

## రవీంద్రభారతిలో ఘనంగా రెడ్డి జాగృతి ఆత్మీయ సమ్మేళన మహోత్సవం



**కూకట్ పల్లి, జులై 08 (ప్రజా జ్యోతి) :** రవీంద్రభారతిలో రెడ్డి జాగృతి ఆత్మీయ సన్మాన మహోత్సవ రవీంద్రభారతి లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నుండి పెద్ద సంఖ్యలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బట్టెంగారి మాధవ రెడ్డి పిలుపు మేరకు వివిధ రంగాల్లో గుర్తించబడిన రెడ్డి సహోదరులకు సన్మానం ఏర్పాటు చేశారు. ఇందులో రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో పాటు రెడ్డి జాగృతి, సంక్షేమ సంఘం నాయకులు కేశిరెడ్డి హనుమంతు రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, కేసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ధోంతిరి భాస్కర్ రెడ్డి, ముత్యం వెంకట్ రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, చిదురుప్ప కృష్ణారెడ్డి, పెద్దిబావి వీరారెడ్డి, తనుజ రెడ్డి వడాల, మల్లారెడ్డి విప్ప విష్ణువర్ధన్ రెడ్డి, దొంతిరి సోమిరెడ్డి, వంగేటి మోహన్ రెడ్డి, దుబాల వేణుగోపాల్ రెడ్డి, నల్ల అనంతరెడ్డి, మర్రెడ్డి సతీష్ రెడ్డి తదితరులకు ఈ కార్యక్రమంలో సన్మానించి షీల్డ్ లను జ్ఞాపికగా అందించారు.

# నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవం



ఎల్బీనగర్ జూలై 08 ప్రజా జ్యోతి ప్రతినిధి ఎల్బీనగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య హాజర య్యారు. వారికి ఆలయ చైర్మన్ లక్ష్మణ్ , ఈవో ప్రేమ్ కుమార్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రమాణ స్వీకారం చేసిన నూతన ధర్మకర్తలు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి నూతన ధర్మకర్తలు కృషి చేయాలని, భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు సమిష్టి నిర్ణయాలతో ముందుకు నడవాలని ఈ సందర్భంగా మధుయాష్కీ పేర్కొ న్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నివాసయో గ్యమైన ప్రాంతమని, ఇలాంటి ప్రాంతంలో ప్రజలకు ఆధ్యాత్మిక చింతన, భక్తి కార్యక్రమాలనిర్వహణకు ఆలయాల అభివృద్ధి అవసరమన్నారు.

ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ తరపున ఎలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తాను అండగా ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని సూచించారు.సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం అన్నారు. అన్ని కులాలు , మతాలు, ప్రాంతాలు, భాషలను.. ప్రజలు పరస్పరం గౌరవించుకొని ముందుకు సాగుతుంటారని, కుటుంబ వ్యవస్థ చాలా గొప్పది అన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావాలు పెంపొందించేందుకు దేవాలయాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. త్వరలో బోనాల ఉత్సవాలు నగరంలో ప్రారంభోత్సవం కాబోతు న్నాయని, ప్రభుత్వం తరపున ఘనంగా ఉత్సవాల నిర్వహించేందుకు ఆయా దేవాలయ కమిటీలకు త్వరలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈనెల 14న ఎల్బీనగర్ నియోజకవర్గం లో చెక్కుల పంపిణీ చేపట్టనున్నట్లు వివరించారు.ధర్మకర్తలుగా చెరుకు భవాని శంకర్, సాయి కుమార్, బాలకృష్ణ, పార్వతి, తీగుళ్ల యాదగిరి, భరత్ కుమార్ యాదవ్, జాలె వెంకటరెడ్డి, దేవిక, ఉదయశ్రీ, స్వప్న ప్రమాణ స్వీకారం చేశారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## సెర్ప్ ఐబీ అధికారి నరసింహా

## చేవెళ్లలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు



చేవెళ్ల జూలై 08(ప్రజా జ్యోతి): కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని సెర్ప్ ఐబీ అధికారి నరసింహా అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మహిళా సమైక్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సెర్ప్ ఐబీ అధికారి నరసింహా పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాలు ఎంతో ప్రగతి సాధించాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు కేంద్రాలు అమ్మ ఆదర్శ పాఠశాలలకు చైర్మన్లు ఏర్పాటు, పౌల్ట్రీ, సరే సరే డైరీ పాడి పరిశ్రమ ఎంటర్ప్రైజెస్ సోలార్ యూనిట్లు ఆర్టిసి బస్సులు గోదాములు పెట్రోల్ బంకులు అనేక స్కీములో ఏర్పాటు చేసి మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించే స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాన్ ఫామ్ డిపిఎం సమైక్య అధ్యక్షురాలు భారతి, మండల ఏపీఎం, సీసీలు అకౌంటెంట్ వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పిఓఎలు పాల్గొన్నారు.

# రైతులను విద్యుత్తు కష్టాల నుండి కాపాడండి

## డివిజనల్ ఇంజనీర్ నీ కలిసి 21 పేజీల వినతి పత్రం లో వివరాలు వివరించిన కొత్తపేట నాయకులు



కేశంపేట జూలై 8,( ప్రజా జ్యోతి) కేశంపేట మండల పరిధిలోని గ్రామాలలో గత కొన్ని నెలల నుంచి రైతులు డీడీలు కట్టిన ట్రాన్స్ఫార్మర్లు కరెం టు స్తంభాల కోసం రైతులు కేశంపేట కరెంట్ ఆఫీస్ చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన రైతుల సమస్యలు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని డి ఈ కి తెలిపారు. డీడీలు కట్టి ట్రాన్స్ఫా ర్మర్ స్తంభాలు రాక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని డివిజనల్ ఇంజనీర్ కు విన్నవిం చారు స్పందించిన డి ఈ శ్యాంసుందర్ రెడ్డి పై అధికారులతో మాట్లాడి కొత్తపేట తో పాటు మండలంలోని గ్రామాల్లో ఉన్న కరెంటు సమస్య లను పరిష్కరించడానికి కావలసిన మెటీరియల్ను మంజూరు చేయాలని ఆయన కోరారు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా 10 రోజులలో మండలంలోని పెండింగ్ పనులు పూర్తి చేయాలని కేశంపేట ఏ ఈ ఈశ్వరుని ఆదేశించారు వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ నవీన్ కుమార్ మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్ జగన్ రెడ్డి కృష్ణ తో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవం



అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 08(ప్రజా జ్యోతి) శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఎల్బీనగర్ ఆలయ నూతన ధర్మకర్తలుగా ఎన్నికైన కమిటీ సభ్యులు మంగళవారం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య విచ్చేయగా ఆలయ కమి టీ చైర్మన్ గుంటి లక్ష్మణ్, ఈవో ప్రేమ్ కుమార్ స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ శాలువాతో వారిని ఘనంగా సత్కరిం చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమ ంలో నూతనంగా ధర్మకర్తలుగా ఎన్నికైన సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో హిందూ ధర్మానికి ప్రత్యేకత ఉన్నదని భగవంతుని పట్ల భక్తులు భక్తి భావం కనబరుస్తూ నిత్యం దేవాలయాలకు వెళ్లి భగవంతుడిని దర్శించు కుంటారని, అలాంటి దేవాలయాల పరిరక్షణకు నూతన ధర్మకర్తలు కృషి చేయాలన్నారు. భక్తులం దరికీ ఉపయోగపడేలా సమిష్టి నిర్ణయా లతో కలిసికట్టుగా ముందుకు కదలాలన్నారు. దేవాదా య శాఖ తరపున ఆలయానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను అండగా ఉండి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మాట ఇచ్చారు. అనంతరం సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ త్వరలో నగరంలో బోనాల వేడుకలు ప్రారంభం కాబోతున్నాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున బోనాల మహోత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఆలయ కమిటీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. భారతదేశం అంటేనే సర్వ మతాలకు ప్రసిద్ధి అని, మతాలు కులాలు ప్రాంతాలు అనే భేదం లేకుండా ఒకరి మతాన్ని మరి ఒకరు గౌరవించుకు ంటారన్నారు. ఈ సందర్భంగా శ్రీ ప్రసన్నాం జనేయ స్వామి ఆలయ ధర్మకర్తలుగా చెరుకు భవాని శంకర్, సాయి కుమార్, బాలకృష్ణ, తీగుళ్ల యాదగిరి, భరత్ కుమార్ యాదవ్,జాలే వెంకట్ రెడ్డి, దేవిక, ఉదయశ్రీ, స్వప్న పదవీ బాధ్యతలు చేపట్టారు.

# పేదల గుడిసెలు కూల్చడం దుర్మార్గమైన చర్య

## సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

## సిపిఐఎం జాన్ కార్యదర్శి శోభన్



శేరిలింగంపల్లి,జూలై 08 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి మండలం బసవతారక నగర్ గుడిసె వాసుల ప్రాంతాన్ని మంగళవారం సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సందర్శించారు.కూల్చి వెతలు జరిగిన ప్రాంతంలో పర్యటన చేశారు..గుడిసె వాసులతో కలిసి మాట్లాడారు.. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఈ భూమి మాది అని కోర్టులో గెలిచామంటూ పేదల గుడిసెల్ని కూల్చియడం దుర్మార్గమని అన్నారు.ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడే నివాసం ఉంటున్న పేదలని అర్థాంతరంగా ఖాళీ చేయించడం అన్యాయం అని అన్నారు. కొంతమంది బ్రోకర్లు డబ్బు ఆశ చూపి పేదల భూములు లాక్కోవాలని చూస్తున్నారని మండిపడ్డారు.పేదలకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని ఎవరు కూడా భయపడాల్సిన పని లేదని అన్నారు. గుడిసెలు కూల్చిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ తోటి, రెవెన్యూ మంత్రి తోటి, ముఖ్యమంత్రి తోటి ఈ విషయంపై మాట్లాడుతానని అన్నారు.పేదలు ఇక్కడ నివాసం ఖాళీ చేయకుండా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా భయపడకుండా గుడిసె ప్రాంతంలోనే నివాసం ఏర్పరుచుకోవాలని పిలుపునిచ్చారు ..ఈ కార్యక్రమంలో సిపిఐఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి యాదయ్య, శేర్లింగంపల్లి జోన్ కార్యదర్శి సి శోభన్ ,నాయకులు డి.జగదీష్, కె.కృష్ణ ,కె.శ్రీనివాస్ ,వరుణ్, అతిక్ అహ్మద్, కృప,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న కట్టడాలు ప్రభుత్వమే నిర్మించాలి

### బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్.



తిరుమలగిరి జులై 8 (ప్రజాజ్యోతి) ఎలివెటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా పేరడైజ్ చౌరస్తా నుండి మేడ్చల్ వరకు నిర్మిస్తున్న ప్రధాన రహదారిలో బోయినపల్లి పరిధిలో కనుమరు గవుతున్న కొన్ని కట్టడాలను ప్రభుత్వం నిర్మించేలా కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ చర్యలు తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ కోరారు. హెచ్ఎండిఎ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బోయినపల్లి పంప్ హౌస్ నిర్మాణ పనులను స్థానికులతో కలిసి పరిశీలిం చారు. బోయినపల్లి ప్లేగ్రౌండ్ స్థలంలో కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ తమ స్వంత నిధులతో రేజ్లింగ్,జిమ్,క్రీడాకారుల కోసం గదులు,ఎస్సి,ఎస్టీ కమ్యూనిటీ హాలు నిర్మించామని,అవి రోడ్డు విస్తరణలో కనుమరుగవుతున్నాయని,అలాంటి నిర్మాణాలు అన్ని ప్రభుత్వ నిధులతో నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్,అర్ డి ఓ,తహసీల్దార్,హెచ్ఎండిఓ అధికా రులకు వినతి పత్రాలు అందజేసామని అన్నారు. ఈ విషయమై స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళా మని అన్నారు. ప్రభుత్వం తరపున హెచ్ఎండిఎ పంప్ హౌస్ నిర్మిస్తున్న విధంగానే ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టిసారించి క్రీడాకారుల కోసం రేజ్లింగ్,జిమ్,ఇతర గదులను,టాయిలెట్లు ప్రభుత్వం నిర్మించే విధంగా కృషిచేయాలని స్థానిక ప్రజలు,క్రీడాకారుల తరపున విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రేజ్లింగ్ కోచ్ సాయిబాబాయాదవ్,ప్లే గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ప్రతి నిధులు యాదగిరి,బండి శ్రీనివాస్,కరణ్ సింగ్, సురేష్, రాజు,మధు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్ ప్రజావాణిలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



తిరుమలగిరి జూలై 8 (ప్రజాజ్యోతి) ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టిపిసిసి ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం1:30గంటల వరకు అందుబాటులో ఉండి,వారి వినతి పత్రాలు స్వీకరించి వారి సమస్యలను కూలంకషంగా విని అప్పటికప్పుడు సంబందిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించా రు. ప్రజావాణిలో స్వీకరించిన ఆర్జీలను సంబంధిత శాఖలకు అక్కడికక్కడే ఎండార్స్ మెంట్ చేసి పంపించారు. గాంధీభవన్ లో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఎమ్మెల్యే పాల్గొని సేవలందించడం పట్ల కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## శిథిలావస్థలో పాఠశాల భవనాలు, విద్యార్థులకు

# పొంచి ఉన్న ప్రమాదం


### పట్టించుకోని సంబంధిత అధికారులు...?

### విద్యార్థుల ప్రాణాలు పోతే బాధ్యులు ఎవరు...?

### అధికారుల తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం...?



ధారూర్ జూలై 08(ప్రజా జ్యోతి) పాడుబడ్డ పాఠశాల భవనాలతో విద్యార్థులకు పొంచిఉన్న ప్రమాదం గత ఐదు సంవత్సరాలుగా పాఠశాల భవనాలు నిరుపయోగంగా కూలిపోయే పరిస్థితి ఉన్న వాటిని తీసి వేసే నాదుడే లేరని విద్యార్థుల తల్లితండ్రులుఅంటున్నారు. సంబంధిత అధికారు లకు పలు మార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిదిలోని నాగసమ ందర్ గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ప్రాథమికోన్నత పాఠశాల భవనములకు 22-06-1982 లో అప్పటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ మురళీకృష్ణ ఐఏఎస్ వికారాబాద్ పంచాయతి సమితి అద్యక్షులు ప్రబాకర్ రెడ్డితో కలసి పాఠశాల భవనాలను ప్రారంబించారు. నేటికి 43 సంవత్స రాలు కావడంతో భవనాలు శిథిల వ్యవస్థలో చేరి కూలిపోయే స్థితిలో ఉన్నాయి. అప్పటి పాఠశాల భవనాలను కాంట్రాక్టర్ 14 ఇంచుల గోడ మందంతో పిలర్లు లేకుండానే కేవలం ఇటుకతో నిర్మించడంతో ప్రస్తుతం అవి శిథిలావస్థలో ఉన్నాయి. గత ప్రభుత్వంలో నిరుపయోగంగా ఉన్న భవనాలను పూర్తిగా తొలగించి నూతన భవనాలను ఏర్పాటుకు ప్రభుత్వానికి నివేదికలు పంపిన ఫలితం లేకుండా పోయింది. అపట్లో ప్రతి పక్షంలో ఉన్న కొంత మంది ధర్నాలు చేస్తాం అని హేచ్చరించారు. కొన్నాళ్లకే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి అధికారంలోకి రావడంతో చర్యలు తీసుకొని శిథిలావ్యవస్థలో ఉన్న పాఠశాల భవనాలను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు అప్పటి ప్రభుత్వంలో నిధులు మంజూరు కాలేదు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ముందుకు సాగుతుంది కనీసం సంబంధిత అధికారులు పట్టించుకున్న




పాపాన పోలేరని చెప్పవచ్చు. మంగళవారం పాఠశాలలో విద్యార్థుల తలిదండ్రుల ఉపాద్యాయుల సమవేశం నిర్వహించారు. సమవేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లితండ్రులలో ప్రజా ప్రతినిధులు ఉన్నారు. వాళ్ళు ఈ సందర్భంగా మాట్లాడుతూ .... ఇట్టి విషయాన్ని తెలంగాణా అసెంబ్లీ స్పికర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకుపోతామని పాఠశాల మాది ఇక్కడ చదువుతున్న పిల్లలు అందరూ మా పిల్లలే తప్పకుండ కొత్త భవనాలు మంజూరు కోసం మా వంతు సహకరిస్తామని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు సరిపడ్డ క్లాస్ రూమ్స్ లేకపోవడంతో వరండాలో విద్యార్థులను కూర్చోబెట్టి చదువు చెప్తున్నారు.



# లాలుకోట రమాదేవి పై దాడికి పాల్పడిన భూ కబ్జాదారులను కఠినంగా శిక్షించాలి

### ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఉపాధ్యక్షులు దార్ల.శ్రీనివాసా చారి డిమాండ్

అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 08(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలోని దేవాదాయ శాఖలో నీతి నిజాయితీలకు నిలువుటద్దంగా నిలిచిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతి ముద్దుబిడ్డ,భద్రాచలం దేవాదాయ శాఖ లో కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వర్తిస్తు న్న లాలుకోట రమాదేవి పై భూ కబ్జాదారులు దాడికి పాల్పడడాన్ని ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మ ణ విశ్వకర్మ సంఘం ఉపాధ్యక్షులు దార్ల.శ్రీనివా సచారి తీవ్రంగా ఖండించారు. దక్షిణాది మిథిలా నగరంగా ప్రసిద్ధి పొందిన భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ ఆలయ భూములు అల్లూరి జిల్లాలోని పురుషోత్తమ పట్నంలో అన్యాక్రాంతం అవుతున్నాయన్న సమాచారంతో వాటిని పరిశీలించి సంరక్షించాలని ఉద్దేశంతో అక్కడకు వెళ్లిన ఆమెపై



భూ కబ్జాదారులు దాడికి పాల్పడడం సిగ్గుచేటన్నారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ముద్దుబిడ్డ లాలుకోట రమాదేవి పై దాడికి పాల్పడిన భూకబ్జాకోరులు ఎంతటి వారైనా చట్టపరంగా కఠినంగా శిక్షించాలని,ఒక మహిళ అధికారిపై దాడికి పాల్పడడం వారి చేతగా నితనానికి నిదర్శనమని,ఇది పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పోలీసు శాఖ పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.

# బోర్డు ఎన్నికలు నిర్వహించకపోవడంలోని

# ఆంతర్యమేంటి




**ఎవరి లబ్ధికోసం ఎన్నికలు నిర్వహించడం లేదు....**

**కంటోన్మెంట్ ప్రజలు భారతదేశ ప్రజలు కాదా?**

**ఎంపి,ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తాం...**

**బోర్డు మాజీ ఉపాధ్యక్షులు సదా కేశవరెడ్డి..**

తిరుమలగిరి జులై 8 (ప్రజా జ్యోతి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పాలకమండలి ఎన్నికలు నిర్వహించకపోవడంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఏమిటని బోర్డు మాజీ ఉపాధ్యక్షులు సదా కేశవరెడ్డి ప్రశ్నించారు.మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతు కంటోన్మెంట్ ఏరియాలో నివసించే 8వార్డుల ప్రజలు ఈ భారత దేశ పౌరులు కాదా అని దేశ ప్రధాని నరేంద్ర మోడీ,రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ లను సూటిగా ప్రశ్నించారు .ప్రపంచ దేశాలలో ఎంతో గుర్తింపు సాధిస్తున్న దేశ ప్రధానికి ఈ ప్రాంత ప్రజలపై చిన్న చూపు ఎందుకన్నారు.పాకిస్తాన్ తీవ్రవాదుల దాడిలో 25మంది పౌరులు చనిపోతే స్పందించి ఒక దేశం పైనే యుద్ధం ప్రకటించిన భారతదేశ ప్రధానికి కంటోన్మెంట్ ఏరియాలో నివసించే బీద బిక్కి ప్రజల కష్టాలు కనిపించడం లేదా అని అన్నారు.బోర్డు ఎన్నికల నిర్వహణకు ఎంపి,స్థానిక ఎమ్మెల్యేలు స్పందించాలని లేదంటే ఎంపి,ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు.బోర్డు పరిధిలో ఉన్న 8వార్డుల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో బోర్డు అధ్యక్షులు,సిఈఓ,నామినేటెడ్ సభ్యులతో సాధ్యమవుతుందా అని అన్నారు.గత నాలుగున్నర సంవత్సరాలుగా కంటోన్మెంట్ బోర్డులో ఎన్నికలు నిర్వహించకపోతుండడంతో ఎక్కడి అభివృద్ధి అక్కడే కుంటుపడిపోయిందని,సరైన పాలన అందక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.రెక్కాడితే కానీ డొక్కాడని పేద ప్రజలు నివసించే ఈ ప్రాంతంలో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితులలో బోర్డు కార్యాలయాలకు వెళితే బోర్డు అధ్యక్షులు, సిఈఓ ,నామినేటెడ్ సభ్యులు సమయానికి అందుబాటులో లేకపోతుండడంతో నెలల తరబడి కార్యాలయం చుట్టు తిరుగుతు అవస్థలు పడుతున్నారని అన్నారు.బోర్డు ఎన్నికలు నిర్వహించాలని దేశ రక్షణశాఖ ప్రధాన కార్యాలయం డిల్లీలో ఉంటుందని ఢిల్లీ హైకోర్టుకు వెలితే తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల విషయమై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని అక్కడి న్యాయమూర్తి సూచించినట్లు తెలిపారు.బోర్డు ఎన్నికల నిర్వహణకై కోర్టుకు వెళ్తే బోర్డు ఎన్నికలు ఇప్పుడు నిర్వహిస్తాం,అప్పుడు నిర్వహిస్తామంటు కాలం వెల్లదీస్తున్నారే తప్ప ఎన్నికలు నిర్వహించడకపోవడంలో ఆంతర్యం ఏమిటి,ఇందులో ఎవరి లబ్ది ఉందని ఆయన ప్రశ్నించారు.ఈ సమావేశంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు అసౌకర్యం కలవకుండా ఏర్పాటు చేయాలి

**మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**జిహెచ్ఎంసి అధికారులతో కలిసి బోనాలు పండుగ ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

రాజేంద్రనగర్, జూలై 08 (ప్రజా జ్యోతి) బోనాల పండుగకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఏర్పాటు చేయాలని మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బోనాల పండుగ సమీపిస్తున్న తరుణంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్లోని అమ్మవారి దేవాలయ పరిసర ప్రాంతాలను జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యుఎస్, హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించిన మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయ పరిసర ప్రాంతాల్లో రోడ్లు, ప్యాచ్ వర్క్, మరమ్మత్తు పనులు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ,విద్యుత్ దీపాలు, టెంపరరీ లైటింగ్, దేవాలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులకు తలెత్తకుండా పూర్తిస్థాయిలో అన్ని మౌలిక వసతులు



కల్పించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. డివిజన్ పరిధిలోని పల్లె చెరువు ఊర పోచమ్మ కట్ట మైసమ్మ దేవాలయాల్లో సోమవారం, మంగళవారం బోనాలు జరుగుతాయి కాబట్టి జిహెచ్ఎంసి సిబ్బంది టెంపరరీ లైటింగ్ సిస్టం పనులను అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. బోనాల పండుగకు వచ్చే భక్తులకు, మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హెచ్ఎండబ్ల్యుఎస్ సూపర్వైజర్ లోక్నాథ్,



విద్యుత్ సిబ్బంది సురేందర్, రామ్ కి సిబ్బంది నరసింహా, జిహెచ్ఎంసి జవాన్ శేఖర్, బలరామ కృష్ణ భక్త భజన మండలి ఉమ్మడి దేవాలయ కమిటీ సభ్యులు నోముల ప్రకాష్ రావు, భాస్కర్, కాశమౌలి, అనిల్ ముదిరాజ్, ప్రతాపరెడ్డి, సురేష్ ముదిరాజ్, బిజెపి అధ్యక్షుడు పాండు యాదవ్, నాయకులు శంకర్ రెడ్డి, రాజు, బల్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయమౌతున్న కారానా వేపచెట్టు

**రోడ్డు మధ్యలో ఉన్న చెట్టును తరలించాలని స్థానికుల విజ్ఞప్తి...**




తిరుమలగిరి జూలై 8 (ప్రజాజ్యోతి) సికింద్రాబాద్ నుండి తిరుమలగిరి మీదుగా ఉన్నటు వంటి రాజీవ్ రహదారి హైవే రోడ్డు కారానా మహంకాళి అమ్మవారి టెంపుల్ ఎదురుగా బారీ వేప చెట్టు రోడ్డు మధ్యలో ఉండటం వలన నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతుందని ఆ చెట్టును తొలగించాలని స్థానికుల విజ్ఞప్తి చేసినట్లు ట్రాఫిక్ ఎసిపి శంకర్ రాజు తెలిపారు.గత నెల 30న రాత్రి 9గంటలకు ఒక ద్విచక్ర వాహనంపై వెలుతున్న సాయికుమార్ ఎయిర్టెల్ దాటి తిరుమలగిరి వచ్చే మార్గమధ్యంలో ఉన్న వేప చెట్టుకు తగిలి తీవ్రంగా గాయపడి రక్తస్రావం జరుగగా స్థానికులు,దుకాణదారులు108 అంబులెన్సులో చికిత్స నిమిత్తం యశోద ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతు ఆ వ్యక్తి ఈనెల 6న ఆదివారం11:35కు మరణించాడు. ఈ వేప చెట్టు వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలలో కొందరు తీవ్రంగా గాయపడుతుండగా మరికొందరు మరణిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఎసిపి పేర్కొన్నారు.చుట్టుపక్కల దుకాణదారులు ప్రజలు స్థానికులు వాహనదారులు వీలైనంత త్వరగా ఈ చెట్టును వేరొక చోటికి తరలించాలని ట్రాఫిక్ పోలీసులకు తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు.త్వరలోనే ఈ వేప చెట్టును రోడ్డు మధ్యలో నుండి తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎసిపి,తిరుమలగిరి ట్రాఫిక్ సిఐ మధుబాబు తెలిపారు.

# నేడు శ్రీ దుర్గా భవాని మాత ఆలయ 15వ వార్షికోత్సవం

**శ్రీ దుర్గా భవాని మాత ఆలయ మూలా విరాట్ ..**



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జులై 8 ( ప్రజా జ్యోతి) మిలటరీ ఇంజనీరింగ్ సర్వీస్ ఆధ్వర్యంలో గ్యారేసన్ ఇంజనీరింగ్ (యుటిలిటీ) మూడ్ ఫోర్ట్ సిక్కు విలేజ్ లో నెలకొన్న శ్రీ దుర్గా భవాని మాత ఆలయ 15 వ వార్షికోత్సవం బుధవారం రోజున జరగనున్నది.అని ఆలయ నిర్వాహకులు వెల్లడించారు ఈ మేరకు కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం .. బుధవారం ఉదయం 6 గంటలకు అభిషేకం 7 గంటలకు హోమం 8:30కు హారతి, తీర్థ ప్రసాదం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఫల్గుణి అమ్మవారి తీర్థ ప్రసాదన్న స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ అర్చకుడు శర్మ తెలిపారు

## పారిశుధ్య కార్మికులకు శానిటేషన్ కిట్స్ పంపిణీ చేసిన కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ

శానిటేషన్ కిట్స్ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ



**సికింద్రాబాద్/ కంటోన్మెంట్. జులై 8 (ప్రజా జ్యోతి):** కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ సీతఫలమండి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బుధవారం పారిశుధ్య కార్మికులకు అధికారులతో కలిసి శానిటేషన్ సేఫ్టీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా సేఫ్టీ కిట్స్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ క్రమం లో వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె సూచించారు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోని జి హెచ్ ఎం సి అందించిన ఈ కిట్లను ప్రతి పారిశుధ్య కార్మికుడు ధరించాలని సూచించారు వర్షాకాలం సందర్భంగా క్రిమి కీటకాల నుండి సంరక్షణ కొరకు కిట్లు వాడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఈ ఈ వెంకటేష్, ఎస్ ఎఫ్ ఐ, జవాన్లు తదితరులు పాల్గొన్నారు

## చేవెళ్ల ఎంపీటీసీ స్థానాలు ఖరారు

మొత్తం 25 గ్రామాలు. 10ఎంపిటిసిలు.



**చేవెళ్ల జూలై 08(ప్రజా జ్యోతి):** పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ చేవెళ్లలో ఎంపీటీసీ స్థానాలకు జి. ఓ నెం. 877ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో చేవెళ్ల ఎంపీడీఓ హిమబిందు మంగళవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం చేవెళ్ల మున్సిపల్ మినహాయించి 25 గ్రామాల్లో మొత్తం జనాభా 35, 453 మంది లిస్ట్ విడుదల చేశారు. ఇందులో భాగంగా చేవెళ్లలో ఎంపీటీసీ స్థానాలు ఖరారు అయినయి. మొత్తం 25 గ్రామాలకుగాను 10ఎంపిటిసిలు స్థానాలు ఖరారయ్యాయి. అయితే పామేన గ్రామపంచాయతీ చేవెళ్ల మున్సిపల్ లో కలిసిన కారణంగా అల్లవాడ గ్రామపంచాయతీని గుండాల ఎంపిటిసి స్థానానికి మార్చారు. జనాభా ప్రాతిపదికన ఆలూరు గ్రామంను రెండు ఎంపీటీసీ స్థానాలుగా ఖరారు చేశారు. ఎంపిటిసి స్థానాల ఖరారు విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 8,9 తేదీలో సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. అయితే ఆయా ఎంపిటిసి స్థానాల్లో రిజర్వేషన్ ఖరారు కావాల్సి ఉంది.

# కానిస్టేబుల్ పైన హత్యా యత్నం చేసిన క్యాబ్ డ్రైవర్ అరెస్ట్



మీడియా సమావేశం మాట్లాడుతున్న ఏసీపీ గోపాల కృష్ణ మూర్తి .



అరెస్ట్ ఆయన క్యాబ్ డ్రైవర్ సంపత్ కుమార్ ఫైల్ ఫోటో

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ జులై .8 ( ప్రజా జ్యోతి )** గస్తీ నిర్వహిస్తున్న పోలీసుల ద్విచక్రవాహాన్ని ఉదేశపూర్వకంగా ఢీ కొట్టి హత్యా యత్నం చేసి పారిపోయిన క్యాబ్ డ్రైవర్ ను బోయినపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు బేగంపేట్ ఏసీపీ గోపాల కృష్ణ మూర్తి తెలిపారు ఈ మేరకు మంగళవారం బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు , డిఐ సర్దార నాయక్ ల అద్వర్యం లో నిరవహించిన మీడియా సమావేశం లో పాల్గున్న ఆసీఫ్ గోపాల కృష్ణ మూర్తి తెలిపిన వివరాల ప్రకారం .. బోయినపల్లి పోలీస్ స్టేషన్ కు చెందిన చంటి,ప్రవీణ్ అనే కానిస్టేబుల్ లు శనివారం అర్ధరాత్రి మిలిటరీ డైరీ ఫాం రోడ్ ప్రాంతం లో గస్తీ నిర్వహిస్తున్నారు.గస్తీ నిర్వహిస్తున్న సమయంలో మౌలాలి కృష్ణ నగర్ కు చెందిన నోచినా సంపత్ కుమార్ (25 ) క్యాబ్ డ్రైవర్ తన మారుతీ వాగనర్ కార్ ను నిర్మను ష్యా ప్రాంతం నిలిపి ఓ అమ్మాయి (గర్ల్ ఫ్రెండ్ ) తో అసాంఘిక కార్యకలాపాలు పాలుపడు తున్నాడు ఈ క్రమం లో గస్తీ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ చంటి,ప్రవీణ్ లు ఆ కార్ వద్దకు వెళ్ళడానికి ప్రయత్నిచారు అది గమనించిన క్యాబ్ డ్రైవర్ తన 07 7908 కార్ తో పోలీసుల ద్విచక్రవాహనాన్ని ఉదేశపూర్వకంగా ఢీ కొట్టి హత్యా యత్నానికి పాలుపడి అక్కడి నుండి పారి పోయారు, ఈ ఘటనలో ప్రవీణ్ కు కాలు విరిగి తీవ్ర గాయాలు కాగా,చంటికి సైతం గాయాల య్యాయి ఈ ఘటన లో తీవ్రగాయాల పాలైన ప్రవీణ్ సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు సోమవారం అతడికి వైద్యులు ఆపరేషన్ చేసారు, ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు మొదలు పెట్టారు . ఈ క్రమం లో దిల్ షుక్ నగర్ మెట్రో స్టేషన్ ప్రాంతం లో సోమవారం అర్ధరాత్రి కారును గుర్తించిన పోలీసులు కారును కారు క్యాబ్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు దీంతో తాను పారిపోవాలని ఉదేశ్యం తోనే వారిని కావాలనే డి కొట్టినట్లు తనకు రెండు పెళ్లిళ్లు అయినవి అని కారులో వున్నా అమ్మాయి తన గర్ల్ ఫ్రెండ్ అని అంగీకరించినట్లు ఏసీపీ తెలిపారు . దీంతో క్యాబ్ డ్రైవర్ నోచినా సంపత్ కుమార్ ను అరెస్ట్ చేసి రిమాండు కు తరించారు . ఈ కేసును ఛేదించిన పోలీసులను ఆయన అభినందించారు ఈ కార్యక్రమం లో లు శివ శంకర్ , అవినాష్ రెడ్డి , గణేష్ గౌడ్ లు పాల్గొన్నారు

## పేదల గుండెల్లో చెరగని ముద్ర వైఎస్ఆర్

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల జూలై 08(ప్రజా జ్యోతి):** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. వైఎస్ఆర్ 76 వ జయంతి సందర్భంగా మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని షాబాద్ చౌరస్తాలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ కి రెండుసార్లు సీఎంగా బాధత్య లు చేపట్టి సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి వైఎస్ ఆర్ అని అన్నారు. ప్రభుత్వ హయ ంలో ఆయన రూపొందించిన పథకా లు దేశానికే దిక్సూచిగా మారాయని తెలిపారు. రైతులకు ఉచిత విద్యు త్,రైతులకు ఏక కాలంలో రూ. లక్ష రుణమాఫీ, 104, 108 అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్య శ్రీ, విద్యారులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించిన ఘనత వైఎస్ఆర్ కే దక్కిందన్నారు. దేశం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ సర్పం చులు, దావల్గారి గోపాల్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్. పాండు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొజ్జంకి సత్తయ్య, మాజీ ఉప సర్పంచులు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, నరేందర్ గౌడ్, బురాన్ సురేష్ , రవీందర్, బుర్ల మహేష్, ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి



**షాబాద్ జులై 8(ప్రజా జ్యోతి)** నేడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి సందర్భంగా షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, సోలిపేట మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుండాల అశోక్, మల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల స్వామి, ఎండి అన్వర్,గౌరీశ్వర్ ముదిరాజ్ , శేఖర్, ఆంజనేయులు, జంగయ్య, మహమ్మద్ అహ్మద్ జానీ, మల్లేష్, శ్రీనివాస్, అంజయ్య, సందీప్, రమేష్, మహేష్ ,సదానందం, మహేందర్ రెడ్డి, అంజి తదితరులు పాల్గొనడం జరిగింది.

# వైయస్సార్ స్ఫూర్తితో ముందుకు సాగిపోదాం

**రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని నమ్మిన ఏకాక వ్యక్తి వైయస్సార్**

**ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా చెరగని ముద్ర వేసుకున్న ఏకై నాయకుడు వైయస్సార్**

**జయంతి వేడుకలో పాల్గొన తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్.**



**కూకట్ పల్లి, జులై 08 (ప్రజా జ్యోతి) :**మహానేత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి కులమతాలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా మెచ్చిన మహా నాయకుడు, పేద ప్రజల గుండెల్లో ఆయన ప్రవేశపెట్టిన పథకాలు పావలా వడ్డీ, రైతు రుణ మాఫీ, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ లాంటివి చిరస్థాయిగా నిలిచిపోయాయి. కాంగ్రెస్ పార్టీని ఏకధాటిగా నడిపించిన మహా నాయకుడు అయన అని స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి మరో వైఎస్ అవుతారని తెలియజేశారు.

వైఎస్ రాజశేఖరరెడ్డి అనే నేను అంటూ లక్షలాది మంది ప్రజల సాక్షిగా ఉచిత విద్యుత్ ఫైల్‌పై చేసిన తొలి సంతకం నేటికీ ప్రతి రైతు ఇంటా వెలుగు రేఖలు పంచుతూనే ఉందయ్యా పేదోళ్ల శరీరానికి జబ్బు చేస్తే ఆరోగ్యశ్రీ అంటూ పెద్ద వైద్యం చేయించిన మనసున్న వైద్యుడా మీరు నిలిపిన ప్రతి ప్రాణం మీ కోసం ఎదురు చూస్తోందయ్యా కడలి పాలవుతున్న నదీ జలాలను జలయజ్ఞంతో కట్టేసి బీడు భూముల్లో రతనాల పంటలు పండించిన రైతు బిడ్డా కర్షకలోకం మీ కోసం కన్నీళ్లు కారుస్తోందయ్యా ప్రతి ఇంటి బిడ్డకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో అక్షర జ్ఞానం పెంచిన మార్గదర్శకుడా మీ కోసం విద్యార్థి లోకం రెండు చేతులు జోడిస్తోందయ్యా. రైతు మెడపై వేలాడుతున్న అప్పుల ఉరికొయ్యను రుణాల రద్దుతో తెగనరికిన పేదల పక్షపాతీ మీ ఔదార్యానికి ప్రతి ఇల్లూ రుణపడి ఉంటానంటోందయ్యా. విధి మిమ్మల్ని దూరం చేసినా వైఎస్ అనే నేను అంటూ ప్రతి గడపలో మీరు చేసిన అభివృద్ధి సంతకం ఐదు కోట్ల ప్రజానీకం గుండెల్లో పదిలంగా ఉంది రాజన్నా అని అన్నారు.

# అట్టహాసంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న నాయకులు బోసుపల్లి ప్రతాప్**

**ఘనంగా మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు**

**మాదిగ సోదరులకు డప్పుల పంపిణీ**

**యాచారం, జూలై 08 (ప్రజాజ్యోతి):** తమ్మలోనిగుడలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 31వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం రాత్రి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్య ంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం నాయకులు బోసుపల్లి ప్రతాప్ ఇతర నాయకులు మాట్లాడారు. మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటంలో ఎన్నో అవమానాలు ఎన్నో నిర్బంధాల తర్వాత ఏబిసిడి వర్గీకరణ సాధించి జాతికి అందజేశారని ఆయన పోరాట నాయకత్వ లక్షణాలను జాతి అలవర్చు కోవాలని చెప్పారు. విద్యా ఉద్యోగాలలో ముందుండాలని రిజర్వేషన్ ఫలాలను పొందాలని అన్నారు. గ్రామ కమిటీ, గ్రామ పెద్దల సహకారంతో మాదిగ సోదరులందరికీ డప్పులు పంపిణీ చేశారు.



కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడ్డం యాదయ్య, మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్జిల్లా ప్రెసిడెంట్ కుంటి మల్లేష్, డివిజన్ ఎంఈఎఫ్ ప్రెసిడెంట్ తోట్ల బాలరాజు, మాజీ సర్పంచ్ ఉడతల రామానుజమ్మ, మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ మాదిగ, మాజీ సర్పంచ్ బోడో కృష్ణ మాదిగ, నాయకులు మస్కు యాదగిరి, కళాకారులు చాట్ల ఝాన్సీ, పంతంగి రంగన్న మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వృద్ధురాలు మెడలో బంగారు గొలుసు చోరీ

**అబ్దుల్లాపూర్ మెట్టు జులై 08 (ప్రజాజ్యోతి)** ఓ వృద్ధురాలిని మాటలలో మభ్యపెట్టి బంగారు గొలుసు లాక్కొని వెళ్లిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోహెడ స్వగృహ కాలనీకి చెందిన పశుల నర్సమ్మ(65) మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు తన మూడవ కుమారుడు శ్రీశైలం ఇంటి నుండి స్వగృహ లేఅవుట్ లోని తన రెండవ కుమారుడు యాదగిరి నివాసానికి నడుచుకుంటూ వెళుతుంది. మార్గ మధ్యలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని ఇద్దరూ వ్యక్తులు ఆ



వృద్ధురాలు దగ్గరికి వచ్చి ఇబ్రహీంపట్నం కు ఎటువైపు నుండి వెళ్ళాలి

అంటూ ఆమెను మాటలతో మభ్యపెట్టి ఆమె మెడ నుండి1.5 తులాల బరువు గల బంగారు పూసలతడ్డు గొలుసును లాక్కొని అక్కడి నుండి పారిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాధితురాల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# మహీంద్రా సరికొత్త ఎక్స్ యు వి సిరీస్



**సోమాజిగూడ,జులై8(ప్రజాజ్యోతి) :** భారతదేశంలోని ప్రముఖ ఎస్ యు వి తయారీదారు అయిన మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ 8.94 లక్షల ఆకర్షణీయమైన ధరతో ప్రారంభమయ్యే ఉత్తేజకరమైన కొత్త ఎక్స్ యు వి, 3ఎక్స్ఓ, ఆర్ఇవిఎక్స్ సిరీస్‌ను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఇటీవల ఒక సంవత్సరం లోపు లక్షకు పైగా అమ్మకాలతో ఆకట్టుకునే మైలురాయిని సాధించింది, ఇది మహీంద్రా యొక్క ఈ మైలురాయిని చేరుకోవడానికి అత్యంత వేగవంతమైన ఎస్ యు వి గా నిలిచిందన్నారు. ఆర్ఇవిఎక్స్ సిరీస్ ఎక్స్ యు వి, 3ఎక్స్ఓ, పోర్ట్‌ఫోలియోను మరింత మెరుగుపరుస్తుంది, ప్రీమియం ఫీచర్లు, విలక్షణమైన స్టైలింగ్ మరియు సెగ్మెంట్‌లో అత్యుత్తమ పనితీరు, కస్టమర్ ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఆర్ ఇ వి ఎక్స్ ( ఎంఓ) ఎక్స్ షోరూమ్ ధర 9.44 లక్షలు గా ఉందన్నారు. ఆర్ ఇ వి ఎక్స్ ఎం ఎక్స్ షోరూమ్ ధర8.94 లక్షలు గా ఉందన్నారు. ఆర్ ఇ వి ఎక్స్ ఏ ఎక్స్ షోరూమ్ ధర 11.79 లక్షల నుండి ప్రారంభమవుతుందన్నారు. ఆర్ ఇ వి ఎక్స్ సిరీస్ యొక్క మూడు వేరియంట్‌లు ఐదు ఆకర్షణీయమైన రంగులలో అందుబాటులో ఉన్నాయన్నారు. గెలాక్సీ గ్రే, టాంగో రెడ్, నెబ్యులా బ్లూ, ఎవరెస్ట్ వైట్ మరియు స్టీల్త్ బ్లాక్ అని అన్నారు.

# అనాధ ఆశ్రమంలో ఘనంగా హరికిషన్ సగర జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి,జూలై 08 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సగర సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర పుట్టినరోజు వేడుకలను హైద్రాబాద్, చందానగర్, పాపిరెడ్డి కాలనీలోని శారద విద్యానికేతన్ అనాధ శరణలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర కేక్ కటింగ్ చేయించి, పండ్లు పంపిణీ చేశారు.అనాధ ఆశ్రమంలోని అనాధ పిల్లలకు అన్నదానం చేయడం జరిగింది.

పిల్లలతో కేక్ కటింగ్ చేపించి పిల్లలకు పండ్లు, భోజనం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి బంగారు ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటరాములు సగర, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ నార్లకంటి నరేందర్ సగర, గ్రేటర్ హైదరాబాద్ యువజన సగర సంఘం కార్యనిర్వాహన కార్యదర్శి గుంటి వినోద్ సగర, దిండి సాయి బాబు సగర తదితరులు హాజరయ్యారు.

# ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి సిపిఎం శ్రేణుల వినతి

**రైతులందరికీ రైతు భరోసా వర్తింపజేయాలి**

**కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ కావలి జగన్**



యాచారం, జూలై 08 (ప్రజాజ్యోతి): కొత్తపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కావలి జగన్ ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు వినతి అందజేశారు. సర్వేనెంబర్ 32, 178, 182, 222, 242, వివిధ రైతుల పట్టా భూములకు రైతు భరోసా వర్తించడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ భూముల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేదలు ఉన్నారని అన్నారు. అసైన్డ్ భూములకు పట్టా భూములకు రైతు భరోసా కల్పించాలని కోరారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో బస్తి దవకాన ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పోలె శివ, శాఖ సభ్యులు శ్రీను, యాదయ్య, చంద్రయ్య, కృష్ణ,జంగయ్య, మొగులయ్య, రాములు పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**



మొయినాబాద్ జూలై 08 (ప్రజా జ్యోతి ) యెన్కెపల్లి రైతులకు నష్టపరిహారం తేల్చకుండా వారి భూములు తీసుకోవడం సరైంది కాదు సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని యెన్కెపల్లి వార్డ్ రెవెన్యూలో సర్వేనెంబర్ 180లో 99.14 ఎకరాల భూమి ప్రభుత్వం గోశాలకు కేటాయిస్తూ సర్కులర్ జారీ చేసి భూమి పూజ చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం యెన్కెపల్లి రైతుల భూములకు ఎలాంటి నష్టపరిహారం తేల్చకుండా భూమి పూజ చేయడం సరైనది కాదు అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో కేంద్రంలో ఉన్నప్పుడు తీసుకువచ్చిన 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలి, లేదా రైతుల కోరుతున్న విధంగా నష్టపరిహారాన్ని తేల్చి తర్వాత రైతుల భూములు తీసుకోవాలని అన్నారు, తరతరాలుగా ఆ భూముల్లో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేదలకు అన్యాయం చేయాలని చూస్తే సిపిఎం పార్టీ ఎర్రజెండా ఊరుకోదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, రెవెన్యూ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి నష్టపరిహారం తేల్చకుండా ఆ భూముల జోలికి రావద్దని విజ్ఞప్తి చేశారు యెన్కెపల్లి రైతులకు నష్టపరిహారం వచ్చేంతవరకు సిపిఎం పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఆ భూమి సాగు చేసుకుంటున్నా వారందరూ దళితులు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే కాబట్టి ప్రభుత్వం రెవెన్యూ యంత్రాంగం వారికి మేలు జరిగేటట్లు నష్టపరిహారాన్ని వెంటనే తేల్చాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో మొయినాబాద్ సిపిఎం నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు,

## ఎంపీ వద్దిరాజు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం

# రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందే




కుత్బుల్లాపూర్ జూలై 8(ప్రజా జ్యోతి) బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,తలసాని శ్రీనివాస్ యాదవ్,వీ.శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్,కోతి కిశోర్ గౌడ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు సుమిత్రా ఆనంద్,జెడ్పీ మాజీ ఛైర్ పర్సన్ తుల ఉమ,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూదిమెట్ల బాలరాజు యాదవ్ తదితరులతో కలిసి తెలంగాణ భవన్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కామారెడ్డి బహిరంగ సభలో,ఎన్నికల ప్రచారంలో,మేనిఫెస్టోలో బీసీలకిచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు.అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత,ఆ రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల నాయకులు ఐకమత్యంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 69% రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంట్ ద్వారా చట్టం చేయించు కోవడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.అదే మాదిరిగా తెలంగాణలో కూడా రిజర్వేషన్స్ అమలునకు బాధ్యతగల ప్రతిపక్షంగా తమ పార్టీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం కొనసాగిస్తుందన్నారు. కాంగ్రెస్ పాలకులు ,నాయకత్వంపై మరింత వత్తిడి పెంచుతానే ఉంటామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీకి లోకసభలో 100 మంది సభ్యులు ఉన్నారని, ఇండియా కూటమి ఎంపీలతో కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిని తీవ్రతరం చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ కోసం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడితే తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు మార్గ నిర్దేశనంలో సంపూర్ణ మద్దతునిస్తామని ఎంపీ వద్దిరాజు చెప్పారు .కాంగ్రెస్ బీసీలకు అన్ని రంగాలలో తీరని అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మంత్రిమండలిలో కేవలం మూడంటే మూడు పదవులు మాత్రమే ఇవ్వడం తీవ్ర విచారకం మన్నారు.మున్నూరుకాపు,యాదవ, ముస్లిం, లంబాడీ, కురుమ,చాకలి కులాల వారికి మంత్రివర్గంలో చోటివ్వకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ పాలకులను గట్టిగా నిలదీయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.జనాభా దమాషా ప్రకారం చూస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 12 మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉండే అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్,బూటకపు హామీలు, కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చాక,వాటిని నెరవేర్చలేక "డైవర్షన్ పాలిటిక్స్"చేస్తున్నారని ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ పాలకులపై మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని, ఇందుకోసం కాంగ్రెస్ పాలకులు కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ రంగాల లో 42% రిజర్వేషన్స్ సాధించుకునేందుకు ఇదే సరైన సమయమని, ఇందుకు బీసీ కులాల వారందరం కూడా మరింత ఐక్యతతో పోరాడుదామన్నారు.స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏండ్లు సమీపిస్తున్నా కూడా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం బాధాకరమని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

# వ్యక్తిని కత్తితో పొడిచిన రౌడీ షీటర్ అరెస్ట్

**అరెస్ట్ అయినా రౌడీ షీటర్ మహమ్మద్ అబ్దుల్ మజీద్ ఫైల్ ఫోటో ..**

**మీడియా సమావేశం లో మాట్లాడుతున్న ఏసీపీ గోపాల కృష్ణ మూర్తి తో బోయినపల్లి పోలీసులు ...**



సికింద్రాబాద్ / కంటోన్మెంట్ జూలై 8 ( ప్రజా జ్యోతి ): ఓ వ్యక్తిని కత్తితో పొడిచి హత్యా యత్నం చేయబోయిన ఓ రౌడీషీటర్‌ను బోయినపల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు బేగం పెట్ ఏసీపీ గోపాల కృష్ణ మూర్తి వెల్లడించారు .ఈ మేరకు మంగళవారం బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు , డిఐ సర్దార నాయక్ ల అధ్వర్యం లో నిరవహించిన మీడియా సమావేశం లో పాల్గొన్న ఏసీపీ గోపాల కృష్ణ మూర్తి తెలిపిన వివరాల ప్రకారం .. బోయినపల్లి స్టార్ పాయింట్ గల్లీ హస్మత్ పెట్ ప్రాంతానికి చెందిన అబ్దుల్ సలాం అలియాస్ అబ్బు (25 ) సోమవారం రాత్రి బోయినపల్లి విజయ దుర్గా వైన్స్ వద్ద బాగా మద్యం సేవించి అటుగా వెళ్తున్న ప్రయాణికులను నదుచుకుంటూ వెళ్తున్న వారితో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు పాలుపడుతున్నాడు ఈ క్రమం లో శ్రీ సాయి ఎన్‌క్లేవ్ కు చెందిన ఎండి అబ్దుల్ మజీద్ అనే వ్యక్తి తన బైక్ పైన అటువైపుగా వెళ్తున్నాడు అతని బైక్ ను అడ్డుకున్న అబ్దుల్ సలాం అలియాస్ అబ్బు తన వద్ద వున్నా( బట్టన్ చాకు) కత్తి తో అబ్దుల్ మజీద్ ను బెదిరిస్తూ తనవద్ద వున్నా డబ్బులను లాక్కునే




ప్రయత్నామ్ చేసాడు దీంతో అబ్దుల్ మజీద్, అబ్దుల్ సలాం అలియాస్ అబ్బు ను తపించుకునే ప్రయత్నం చేసాడు దీంతో అబ్దుల్ సలాం అలియాస్ అబ్బు తన వద్ద వున్నా( బట్టన్ చాకు) కత్తి తో అబ్దుల్ మజీద్ ను విచక్షణ రహితంగా పొడిచి పారిపోయాడు , రక్తపు మడుగులో వున్నా బాధితుడు అబ్దుల్ మజీద్ ను స్థానికులు చికిత్సనిమిత్తం ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించి పోలీసులకు సమాచారం అందించారు ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగానే ఉందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు గంట వ్యవధిలోనే నిందితుడిని అదుపులోకి తీసుకుని అతనివద్ద వున్నా ఆయుధాన్ని స్వాధీనం చేసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు . అయితే అబ్దుల్ సలాం అలియాస్ అబ్బు ఓ రౌడీ షీటర్ అని అతనిపైన యిప్పటికే ఆల్వాల్ పోలీస్ స్టేషన్ లో మూడు కేసు లు బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో రెండు కేసు లు ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది దీంతో రౌడీ షీటర్ గ కేసు నమోదు చేసుకున్న పోలీసులు అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు ఏసీపీ తెలిపారు